ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 20.12.2024 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రక్షణ రంగంలో భారత్ స్వావలంబన , వ్యూహాత్మక భాగస్వామ్యాలు సరిహద్దులను రక్షించడమే కాకుండా దేశ వ్యూహాత్మక ప్రపంచ భాగస్వామ్యాలను బలోపేతం చేస్తున్నాయని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.
2. గత ప్రభుత్వం హయంలోని ఆర్ఓఆర్ చట్టం , ధరణి వల్ల నష్టపోయిన రైతులందరికీ భరోసా కల్పించేలా కొత్త చట్టం భూభారతి తీసుకువస్తున్నామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.
3. వికారాబాద్ జిల్లాలోని లగచర్లలో కలెక్టర్ , అధికారులపై దాడి కేసులో అరెస్టయిన రైతులు బెయిలుపై ఈరోజు ఉదయం విడుదలయ్యారు.
4. ఫార్ములా-ఈ రేస్ వ్యవహారంలో తనపై నమోదైన ఏసీబీ కేసును కొట్టివేయాలని కోరుతూ బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు హైకోర్టును ఆశ్రయించారు.

**CDM-PRESIDENT'S COLOURS**

రక్షణ రంగంలో భారత్ యొక్క స్వావలంబన, వ్యూహాత్మక భాగస్వామ్యాలు దేశ సరిహద్దులను రక్షించడమే కాకుండా దాని వ్యూహాత్మక ప్రపంచ భాగస్వామ్యాలను బలోపేతం చేస్తున్నాయని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. రాష్ట్రంలో శీతాకాల విడిదిలో ఉన్న రాష్ట్రపతి ఈ రోజు సికింద్రాబాద్‌లోని ప్రతిష్టాత్మక కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్ ( CDM)ని సందర్శించి, ఆ కళాశాలకు ప్రెసిడెంట్ కలర్స్ ను ప్రదానం చేశారు.

బైట్ ... ద్రౌపది ముర్ము

మేక్ ఇన్ ఇండియా , సులభతర వాణిజ్యం , రక్షణ పరిశ్రమ కారిడార్ల అభివృద్ధి వంటి కార్యక్రమాలు మన రక్షణ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి దేయ , విదేశీ పెట్టుబడిదారులను ప్రోత్సహిస్తున్నాయన్నారు. రక్షణ రంగం - స్వదేశీ సామర్థ్యాలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని రాష్ట్రపతి అన్నారు. అలాగే దేశంలో స్వదేశీ పరిజ్ఞానంతో సాంకేతికంగా అధునాతన పరికరాలను తయారు చేయడం ద్వారా సరికొత్త దశను ప్రారంభించే సమయం ఆసన్నమైందని అన్నారు. స్వావలంబన సాధించడానికి , ఆత్మనిర్భర్ భారత్ దార్శనికతను సాకారం చేసుకోవడానికి సాయుధ దళాలు - సేవలను అందించాలని రాష్ట్రపతి కోరారు. ఈ సందర్భంగా సిడిఎం ప్రత్యేక పోస్టల్ కవర్‌ను రాష్ట్రపతి ఆవిష్కరించారు.
(ఎంఎస్ఎల్)

**భూ భారతి-పొంగులేటి**

తెలంగాణ భూ భారతి- భూమిపై హక్కుల రికార్డు బిల్లుపై శాసన సభలో చర్చ కొనసాగుతోంది. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఈ ఉదయం శాసన సభలో బిల్లుపై చర్చను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ... గత ప్రభుత్వం హయంలో తెచ్చిన 2020 ఆర్ఓఆర్ చట్టం, ధరణి పోర్టల్ వల్ల లక్షలాదిమంది రైతులకు నష్టం జరిగిందని అన్నారు. నష్టపోయిన రైతులందరికీ భరోసా కల్పించేలా కొత్త చట్టాన్ని తీసుకువస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్ సభ్యుల ఆందోళన మధ్యనే ఈ బిల్లుపై సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రసంగించారు. ధరణి పోర్టల్ వల్ల ప్రజలు ఇబ్బంది పడ్డారని అన్నారు. దళిత , గిరిజన, మైనార్టీ, బీసీలకు చెందిన వేల ఎకరాల భూములను గత పాలనలో కొందరు ఆక్రమించుకున్నారని ఆరోపించారు. తమ ప్రభుత్వం తెస్తున్న భూభారతి నిజమైన ప్రజల చట్టమని ఉద్ఘాటించారు.

(బైట్ పొంగులేటి)

అదే సమయంలో ఫార్ముౖలా-ఈ రేస్ అంశంపై చర్చ కోసం బీఆర్ఎస్ పార్టీ సభ్యులు ఆందోళన చేయడంతో సభాపతి గడ్డ ప్రసాద్ కుమార్... ప్రజలకు, రైతులకు ఉపయోగకరమైన భూభారతి చట్టంపై చర్చించాలని సూచించారు. ఫార్ముౖలా-ఈ రేసు కేసు ఒక వ్యక్తికి సంబంధించిన అంశం అన్నారు. భూభారతి బిల్లు రాష్ట్ర ప్రజలకు సంబంధించి అంశం అని చెప్పారు. బీఆర్ఎస్ సభ్యులు వినకపోవడంతో సభను మరోసారి వాయిదా వేశారు.

(డెస్క్)

**హరీశ్ రావు-ఫార్ముౖలా ఈ రేసు**

బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావును అప్రతిష్టపాలు చేసి తమ పార్టీని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నాదని సిద్దిపేట బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రభుత్వాన్ని విమర్శించారు. శాసనసభ నడిచే సమయంలో ఆయనపై అక్రమ కేసు పెట్టారని ఆరోపించారు. ఫార్ముౖలా-ఈ రేసింగ్ వ్యవహారంపై ఈరోజు శాసన సభలో చర్చించాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేసింది. కాంగ్రెస్ 420 హామీలపై నిలదీస్తున్నందుకు , లగచర్ల రైతుల తరఫున పోరాటం చేస్తున్నందుకే ఆయనపై కేసులు పెట్టి వేధిస్తున్నారని హరీశ్ రావు ఆరోపించారు. ప్రభుత్వం సభలో చర్చించి తమ తప్పులు ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. అక్రమ కేసు పెట్టినప్పుడు తన వివరణ ఇచ్చుకునే అవకాశం తారక రామారావుకు ఇవ్వాలన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఫార్ముౖలా-ఈ రేస్‌పై చర్చకు పట్టుబడుతూ పోడియం ముందుకు వెళ్లి శాసనసభాపతిపై పేపర్లు చింపి విసిరేశారు. కాంగ్రెస్ సభ్యులు ప్రతిఘటించడంతో సభలో గందరగోళ వాతావరణం నెలకొంది. దాంతో సభాపతి సభను వాయిదా వేశారు. ఇదే అంశంపై చర్చ చేపట్టాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు ఆందోళన చేయడంతో శాసన మండలి కూడా వాయిదా పడింది.

(డెస్క్)

**లగచర్ల రైతుల విడుదల-సంగారెడ్డి**

సంగారెడ్డి జిల్లా కేంద్ర కారగారం నుంచి రిమాండ్ లో ఉన్న వికారాబాద్ జిల్లా లగచర్ల రైతులు బెయిలుపై ఈరోజు ఉదయం విడుదలయ్యారు. వికారాబాద్ జిల్లాలోని లగచర్లలో కలెక్టర్ , అధికారులపై దాడి కేసులో 17 మంది రైతులు 37 రోజుల పాటు రిమాండులో ఉన్నారు. జైలు నుంచి విడుదలైన రైతులకు గిరిజన సంఘాలు , బీఆర్ఎస్ నాయకులు స్వాగతం పలికారు. రైతులకు మొన్న నాంపల్లి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. నిన్న రైతులు విడుదల కావలసి ఉండగా, బెయిలు పత్రాలు ఆలస్యం కావడంతో జైలు అధికారులు వారిని ఈ ఉదయం విడుదల చేశారు. ఇదే కేసులో ఏ-1 గా ఉన్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి తో పాటు 24 మందికి నాంపల్లి కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది.
(SANGAREDDY. PTC)

<u>వ్యవసాయ</u>

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వజ్రోత్సవాలు ఈరోజు మొదలయ్యాయి. వ్యవసాయ విశ్వ విద్యాలయం ఏర్పాటై 60 వసంతాలు పూర్తవుతున్న సందర్భంగా హైదరాబాద్ రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయం ఆవరణలో రెండు రోజులు పాటు వజ్రోత్సవాలను నిర్వహించనున్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ ఉత్సవాలను ప్రారంభించారు.
(డెస్క్)

<u>సిరిసిల్ల-నేతన్న ఆత్మహత్య</u>

రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలో మరో నేత కార్మికుడు ఆత్మహత్యకు పాల్పడ్డారు. సిరిసిల్లలోని గాంధీనగర్ కు చెందిన 50 ఏళ్ల దూస గణేష్ అనే నేత కార్మికుడు ఉరి వేసుకుని బలమన్మరణానికి పాల్పడ్డారు. గత సంవత్సర కాలం నుండి సాంచాలు సరిగా నడవకపోవడం, లక్షలు బాధతో ప్రాణాలు వదులుతున్నట్టు ఆయన ఆత్మహత్య లేఖలో పేర్కొన్నారు. దూస

గణేష్ మృతి పట్ల  సిరిసిల్ల శాసనసభ్యులు తారక రామారావు  సామాజిక మధ్యమంలో స్పందించారు. ప్రభుత్వం చేతిలో మరో నేతన్న బలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.

(పిటిసి రాజన్న సిరిసిల్ల జిల్లా)

**<u>టీజీఓ-సీఎస్</u>**

ప్రభుత్వ శాఖల్లో  ఖాళీలను గుర్తించి అర్హత గల వారికి పదోన్నతులు ఇచ్చే ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాం  తికుమారిని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం కోరింది. ఈ మేరకు టీజీఓ అధ్యక్ష్యుడు ఏలూరి శ్రీనివాసరావు నేతృత్వంలో ఉద్యోగుల బృందం శాంతికుమారికి వినతిపత్రం సమర్పించింది. ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దృష్టికి తీసుకువచ్చారు. పలు శాఖలు సీనియార్టీ జాబితాలు తయారు చేసి, ఖాళీలను గుర్తించడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని తెలిపారు.

(పీఎన్)

**<u>ఫార్ములా-కేటీఆర్ హైకోర్టు</u>**

ఫార్ములా-ఈ రేస్ వ్యవహారంలో తనపై నమోదైన ఏసీబీ కేసును కొట్టివేయాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు హైకోర్టును ఆశ్రయించారు. న్యాయస్థానంలో క్వాష్ పిటిషన్ దాఖలు వేశారు. ఈ మేరకు తారక రామారావు తరఫున న్యాయవాదులు లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. భోజన విరామం తర్వాత పిటిషన్‌ను విచారించాలని కోరారు. అయితే, లంచ్ మోషన్‌ను సింగిల్ బెంచ్ తిరస్కరించడంతో ప్రధాన న్యాయమూర్తి బెంచ్ ముందు పిటిషన్‌ను దాఖలు చేశారు.

(డెస్క్)

**<u>పురస్కారం</u>**

కొలకలూరి సాహిత్యం 2025 పురస్కారాలను వచ్చే ఏడాది ఫిబ్రవరి 26వ తేదినా ప్రదానం చేస్తారు. కాగా, 17 సంవత్సరాలుగా వివిధ ప్రక్రియ గ్రంధాలకు ఈ పురస్కారాలు ప్రదానం చేస్తున్నారు. వచ్చే ఏడాది హైదరాబాద్ లోని తెలుగు యూనివర్శిటి, నాంపల్లిలో జరిగే సభలో ఈ పురస్కారాలు ప్రదానం చేయనున్నారు.

**పిఎస్**

**<u>యాదాద్రి ఇంటర్</u>**

ఇంటర్మీడియట్ పరీక్షల్లో వందశాతం ఫలితాలే లక్ష్యంగా అధ్యాపకులు కృషి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఇంటర్మీడి యట్ నోడల్ అధికారిణి రమణి అన్నారు. జిల్లాలోని మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలను రమణి ఈరోజు ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడారు. ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశాల మేరకు విద్యార్థుల్లో ధైర్యం , విశ్వాసం పెంపొందించేందుకు, వారిలో ఉండే భయాలను, అపోహలను తొలగించేం దుకు 'హార్ట్ ఫుల్ నెస్ ఎక్స్ పీరియన్స్ లైఫ్ ప్రొటెన్షి యల్' కార్యక్రమాన్ని నిర్వహించారు.

(పీ టీ సీ యాదాద్రి భువనగిరి)

**<u>సిరిసిల్ల-ఓటర్లు</u>**

పట్టభద్రులు, టీచర్స్ ఓటరు తుదిజాబితాను ఈనెల 30న ప్రకటించనున్నట్లు, రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ఆర్డిఓ ఎస్ రాజేశ్వర్ తెలిపారు.

(పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా)